హాయ్.. హాయ్ గణేశా

వినాయక చవితి సందర్భంగా హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని మార్కెట్లు, ప్రధాన రహదారులు కిటకిటలాడాయి. సోమవారం పండుగ కావడంతో విగ్రహాలు, పండుగ సామగ్రి, పూలు, అరటి ఆకులు, దుస్తులు కొనుగోలుకు ప్రజలు తరలిచ్చారు. గణేష్ మహారాజ్‌కీ జై అంటూ ప్రత్యేక వాహనాల్లో బొజ్జ గణపయ్య విగ్రహాలను మంటపాలకు తరలించారు.

సాక్షిబృందం:



మడకశిర : ఆటోలో వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు



పెనుకొండ: తరలింపునకు సిద్ధమైన వినాయక విగ్రహాలు



చిలమత్తూరు: పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు



అమరాపురంలో వినాయక మంటపాన్ని సిద్ధం చేస్తున్న దృశ్యం



హిందూపురం: అరటి ఆకులు కొనుగోలు చేస్తున్న మహిళలు

క్లుప్తంగా

క్రీడా పోటీల్లో విద్యార్థుల పతిభ



ప్రతిభ చూపిన అగళి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

అగళి: మడకశిరలో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడాపోటీల్లో అగళి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు హెచ్ ఎం వరదరాజు, మేనేజర్ ఓబులేసు తెలిపారు. బ్యాడ్మింటన్ విభాగంలో మహదేవ్, సంజన్, దివ్య, కబడ్డీలో ఎప్ కుబ్రా, దీక్షిత, త్రోబాల్‌లో గౌసియాభాను, అర్షియ భాను, బాల్ బ్యాడ్మింటన్‌లో పద్మ, పద్మశ్రీ , త్రివేణి, హేమలత ప్రతిభ చూపగా వారిని అభినందించామన్నారు.

'పురం'వాసికి గోల్డ్ మెడల్స్



బంగారు పతకాలను అందుకుంటున్న సాయి దీక్షిత

హిందూపురం టౌన్: హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీలో బీఏ-ఎల్ఎల్‌బీలో హిందూపురం పట్టణానికి చెందిన ఎం.సాయి దీక్షిత ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆదివారం యూనివర్సిటీ కాన్వకేషన్ కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ ఎక్సలెన్స్, ఆల్‌రౌండ్ ఎక్సలెన్స్‌లో ప్రతిభ చూపిన దీక్షతకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గణేష్, యూజీసీ చైర్మన్ జగదీష్ కుమార్, మాజీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రంగరాజన్ రెండు బంగారు పతకాలను అందించారు.

చిలమత్తూరులో భారీ వర్షం

చిలమత్తూరు: మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలో 41.6 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌ఓ భార్గవి తెలిపారు. వర్షంతో మొక్కజొన్న, వేరుశనగ సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మడకశిరరూరల్: మండలంలో ఆదివారం సాయంత్రం మోస్తరు వర్షం పడింది. సాగు చేసిన వేరుశనగ, ఇతర పంటలకు రెండు రోజుల నుంచి పడుతున్న వర్షం ఎంతో అనుకూలమని రైతులు చెబుతున్నారు.

వైభవంగా కృష్ణాష్టమి



కృష్ణుడి విగ్రహంతో పాటు జ్యోతులతో ఊరేగిస్తున్న దృశ్యం

రొళ్ల: మండల పరిధిలోని రొళ్లగొల్ల హట్టిలో ఆదివారం వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. రొళ్లగొల్లహట్టి, నసేపల్లిగొల్లహట్టి, కె.గొల్లహట్టి, జీజీ హట్టి, ఆర్.గొల్ల హట్టి, ఎంఆర్ గొల్లహట్టి, పి.గొల్ల హట్టి తదితర గ్రామాలకు చెందిన యాదవ కులస్తులు పట్టణానికి చేరుకుని కృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు.అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో విగ్రహాన్ని కూర్చోబెట్టి జ్యోతులతో ప్రదక్షిణలు చేశారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి సమీపంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మునీర్ అహమ్మద్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,560 నగదుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నారని చెప్పారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

హిందూపురం టౌన్: మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం 600 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేంద్రప్రసాద్, నాగరాజు, మంజునాథ్, చంద్రమోహన్, గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తురకలాపట్నంలో మెగా హెల్త్ క్యాంప్

రొద్దం: మండల పరిధిలోని తురకలాపట్నంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రొద్దం మండల సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. వివిధ పరీక్షలు నిర్వహించడంతో పాటు రోగులకు ఉచితంగా మందులను అందజేశారు.

PUBLIC NOTICE

This is to notify the General Public that my clients (1) Shreeranganath Gupta B.B.V. 02) Ravikiran H.V. 03) Girish Parmeshwar Hegde and 04) Shweta Girish Hegde of Bangalore have negotiated and proposes to purchase the under mentioned properties (schedule properties) from its owners 01) Boya Narayana @ Angajala Narayanappa, 2) Gaddam Narasaiah 03) U.Manjula 04) U.Nagappa 05) U.Venkatesulu, 06) Smt. K.Venkatalakshmamma, residents of Mandli-Village, Somandepalli-Mandal and 07) Talari Venkatesh, Geethanagar, Somandepalli-Village. The Owners of the schedule properties have represented that their title to the schedule properties are clear and marketable and free from all encumbrances. Any person/s or financial Institution/s or any lease holders/ sub-lease holders / or any person claiming that they are having maintenance right or claiming that they have got possession or claiming that loans/ hand loans are existing over the schedule property and objecting to the said purchase or having/asserting any right, title or interest/claims in any manner may file their objection/s to the undersigned within 7 days from the date of publication of this notice hereof with documentary proof on which they are basing and asserting their rights with respect to the schedule properties or any part thereof and after expiry of said 7 days period, my clients will proceed with the purchase of the schedule properties on the basis that there are no claims/whatsoever with respect thereto.

SCHEDULE PROPERTIES

Properties situated within the R.D. of Sri Sathyasai-District, S.R.D.of Penukonda, within the Revenue Village and Panchayat limits of Mandli, Somandepalli Mandal with following particulars:

01) Govt.Dry Sy.No. 94 Extent : Ac. 4-86 cents
Bounded by : East : Land in Sy.No.93 belonging to Sri Raghavendra Agros and Hanumakka, **West** : Land in Sy.No. 95 belonging to of Ujjinappa and U.Anjineyulu and land in Sy.No. 94 belonging to Deepa, **North** : Land in Sy.No.49 belonging to Ramappagaru, **South** : Land in Sy.No.97 belonging to Kamsala Venkata Lakshmamma

02) Govt.Dry Sy.No. 97 Extent : Ac. 2-00 cents
East : Land of Eswarappa in Sy.No.97, **West** : Land of Angajala Narayanappa in Sy.No. 95, **North** : Land in Sy.No. 94 belonging to Angajala Narayanappa, Talari Venkatesh, **South** : Land in Sy.No. 97 belonging to V.Anjinappa.

K.SATYANARAYANA, Advocate,
26-4-3002, Sri Balaji Nagar, HINDUPUR.
Cell Nos: 9440259524,7981268846

నూతన పింఛన్ల పంపిణీ



నూతన పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

హిందూపురం: వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీని ప్రజలే అఖండ మెజార్టీతో గెలిపిస్తారని మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక 13వ వార్డు సడ్లపల్లిలోని సచివాలయంలో కౌన్సిలర్ సునీత అధ్యక్షతన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. నూతన పింఛన్లు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పింఛన్‌దారులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, వైఎస్సార్‌సీపీ నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, బాషా, మహేంద్రరెడ్డి, దిలీప్, శ్రీనివాసులు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

పావగడ: తాలూకాలోని కే రాంపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 45 మంది విద్యార్థులకు స్వామి జపానంద ఆదివారం స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. విద్యా సామగ్రితో పాటు ఆట వస్తువులు, చిత్రకళలకు సంబంధించిన పరికరాలు అందించినట్లు స్వామి జపానంద తెలిపారు.

అన్నదానానికి విరాళం

లేపాక్షి: వీరభద్రస్వామి దేవాలయానికి సమీపంలో ఉన్న అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహణకు మండలంలోని మామిడిమాకులపల్లికి చెందిన పోస్ట్ వెంకటరెడ్డి, రాజేశ్వరి దంపతులు రూ. 20 వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

పంట కోత ప్రయోగం

మడకశిరరూరల్: మండల పరిధిలోని మరువపల్లిలో మహిళా రైతు లక్ష్మమ్మ సాగు చేసిన మొక్కజొన్నలో ఆదివారం వ్యవసాయశాఖ అధికారులు పంట కోత ప్రయోగం చేశారు. 25 చదరపు మీటర్లలో 14 కేజీలు దిగుబడి వచ్చిందని ఏఓ తిమ్మప్ప తెలిపారు.

ఘనంగా విశ్వ కర్మ జయంతి

పావగడ: కంసలి సామాజిక వర్గం ఆరాధ్య దైవమైన విశ్వకర్మ జయంతి వేడుకలు స్థానిక తాలూకా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వరదరాజు విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం తాలూకా అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి బైరాచారి తదితరులు పాల్గొన్నారు.

మారుతీరెడ్డికి సన్మానం



జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మారుతీరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్: పట్టణంలోని ఆర్‌కే ఫంక్షన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన మారుతీరెడ్డిని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు. మారుతీరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పటించిన అధిష్టానానికి సహకరించిన స్థానిక, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చల్లాపల్లి బాబురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, కౌన్సిలర్లు శివ, రామచంద్ర, అయూబ్, ముస్తక్, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, హబీబ్, చంద్ర, కిరోసిన్ బాబు, షఫీ, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల దీక్షలు హాస్యాస్పదం

మడకశిర: నియోజకవర్గంలోని కొంత మంది టీడీపీ నాయకులు తమ ఆస్తులను కాపాడుకోవడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును సీఐడీ పోలీసులు పక్కా ఆధారాలతోనే అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబుకు మద్దతుగా టీడీపీ నాయకులు దీక్షలు చేయడం చాలా హాస్యాస్పదమన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఏకమైనా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ప్యాకేజీ కోసమే చంద్రబాబుతో పవన్‌కళ్యాణ్ జతగట్టారని విమర్శించారు. స్థానిక టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, లేకపోతే వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన జేడీ

లేపాక్షి: స్థానిక వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆదివారం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ డేవిడ్‌కుమార్ సందర్శించారు. ఆలయంలోని శిల్పకళలు, చిత్రలేఖనాలను తిలకించారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్రస్వామికి పూజలు చేశారు.

సహకార సంఘాలు బలోపేతం చేయండి

పావగడ: రైతులు సహకార సంఘాల్లో రుణాలు పొంది ఆర్థిక ప్రగతి సాధించాలని మాజీ ఎమ్మెల్యే కేఎం తిమ్మరాయప్ప తెలిపారు. తాలూకాలోని కేటీ హళ్లిలో వీఎస్ఎస్ఎన్ సంఘం సర్వ సభ్యుల వార్షిక మహాసభను నిర్వహించారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

చిలమత్తూరు: మండలంలోని 544ఈ జాతీయ రహదారి చిలమత్తూరు చెరువు కట్ట కింద రహదారిపై ఆదివారం ఆటో అదుపు తప్పి బోల్తా పడటంతో యగ్నిశెట్టిపల్లికి చెందిన డ్రైవర్ నాగరాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.